www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 30 ఆగస్టు 2025 | 5 | పశ్చిమ గోదావరి

కృష్ణబలిజ కులస్తులకు ఆర్థిక చేయూతనివ్వాలి

కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ ఛైర్మన్ త్రిమూర్తులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

కృష్ణబలిజ, పూసల కులస్తులకు ప్రభుత్వం తరపున ఆర్థిక చేయూతనివ్వాలని కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ ఛైర్మన్, టిడిపి సీనియర్ నేత గంటా త్రిమూర్తులు కోరారు. అమరావతిలోని సెక్రటేరియట్‌లో బిసి వెల్ఫేర్-3 ఛాంబర్లో బిసి కమిషనర్ సత్యనారాయణను, బిసి వెల్ఫేర్ కార్యాలయంలోని బిసి వెల్ఫేర్ జనరల్ మేనేజర్ భీమశంకర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణబలిజ, పూసల కుల సంఘాల స్థితిగతులను వారికి వివరించి, వారికి రావాల్సిన కార్పొరేషన్ నిధులపై చర్చించారు. వారికి ప్రభుత్వం ద్వారా బడ్జెట్లో నిధులు కేటాయించి కృష్ణబలిజ, పూసల కులస్తులకు ఆర్థిక చేయూతనివ్వాలని త్రిమూర్తులు కోరారు.

గోదారమ్మ దోబూచులాట

తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్న గోదావరి వరద

బిక్కుబిక్కుమంటున్న విలీన, లంక గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - ఆచంట

వశిష్ట గోదావరికి శుక్రవారం వరద పోటెత్తింది. ధవళేశ్వరం నుంచి పెద్దఎత్తున వరద నీరు సముద్రంలోకి వదులుతుండటంతో వశిష్ట గోదావరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. అయోధ్యలంక గ్రామంలో పల్లపు ప్రాంతాల్లోని లంక భూముల్లోకి వరద ప్రవేశిస్తోంది. పుచ్చలంక వాసులైతే పడవలపై సంచరిస్తున్నారు. లంకవాసులకు రాకపోకలు నిలిచిపోవడంతో వారు నిత్యావసరాలకు ఇబ్బందులు పడుతున్నారు. నదిలో నాటు పడవల రాకపోకలపై అధికారులు నిషేధం విధించారు. ఎస్ఐ కె.వెంకటరమణ ఆధ్వర్యంలో లంక గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తహశీల్దార్ జి.కనకరాజు, రెవెన్యూ అధికారులు లంక గ్రామాల్లో సంచరిస్తున్నారు. రైతులు సురక్షిత ప్రాంతాలకు పశువులను తరలిస్తున్నారు. పెద్దమల్లంలోని మాసేనమ్మ అమ్మవారి ప్రాంగణం, పెద్దమల్లం పర్యాటక ప్రాంతం చుట్టూ వరద నీరు చేరింది.

యలమంచిలి: గోదావరికి మళ్లీ వరద పోటెత్తడంతో మండలంలోని కనకాయలంక కాజ్‌వే వరద నీటిలో చిక్కుకుంది. దీంతో ఆ గ్రామ ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోట్లల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

ఇంకా ముంపులోనే గుండేటి వాగు కాజ్వే

ఆచంట: కోడేరు వద్ద గోదావరి ఉధృతి

భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి గోదావరి

కుక్కునూరు రూరల్: గోదారమ్మ విలీన గ్రామాల ప్రజలతోపాటు లంక గ్రామాల ప్రజలతో దోబూచులాడుతోంది. తగ్గినట్లే తగ్గిన గోదావరి వరద ఒక్కసారిగా అనూహ్యంగా పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరికి భారీగా వరద నీరు పోటెత్తుతోంది. శుక్రవారం ఉదయం భద్రాచలంలో 35 అడుగులు ఉన్న గోదావరి వరద సాయంత్రానికి 42.20 అడుగులకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. ఇప్పటికే కుక్కునూరు, దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉండటంతో వాగు అవతల ఉన్న గ్రామాలకు రాకపోకలు పునరుద్దరణ కాలేదు. భద్రాచలంలో గంటగంటకు గోదావరి వరద పెరుగుతుండటంతో ముత్యాలంపాడు, వింజరం మధ్య పాలవాగు కాజ్‌వేపైకి వరద నీరు చేరితే మరో మూడు గ్రామాలకు రాకపోకలు నిలిచే ప్రమాదం ఉంది. వరద పెరుగుతుండటంతో ముంపు మండలాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

వేలేరుపాడు రూరల్: గోదావరికి వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం ఉదయం నుంచి గంట గంటకు పెరుగుతూ సాయంత్రానికి 42 అడుగులు దాటడంతో మండలంలోని ప్రజలు భయం గుప్పెట్లో కొట్టుమిట్టాడుతున్నారు. శ్రీరామ్‌సాగర్, మేడిగడ్డ తదితర ప్రాజెక్టుల నుంచి వరద నీరు విడుదలవుతుండటంతో గోదావరి నీటిమట్టం 50 అడుగుల వరకూ వచ్చే అవకాశం ఉందని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇప్పటికే వేలేరుపాడు నుంచి రుద్రంకోట, కొయిదా వెళ్లే మార్గంలోని యడవల్లి వద్ద ఉన్న ఎద్దువాగు కాజ్‌వే మునిగిపోవడంతో కోయిదా, కట్కూరు, కాకిసినూరు, టేకూరు, తాళ్లగొంది, పూచిగొంది తదితర సుమారు 18 గ్రామాలకు రహదారులు దిగ్బంధమై రాకపోకలు నిలిచిపోయాయి.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై సిఎంఒ 1100కు అందిన ఫీడ్‌బ్యాక్ నివేదిక అనుసరించి వివిధ శాఖల అధికారులతో ఆమె జిల్లా అధికారులతో మౌళికంగానూ, ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో వెబెక్స్ ద్వారా శాఖలవారీ సమీక్షించారు. ప్రతివారం పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా పురోగతి సాధించలేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పిజిఆర్ఎస్‌లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. శాఖలవారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిఆర్‌డిఎ పిడి ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిపిఒ ఎం.రామనాథ్‌రెడ్డి, జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతిరావు, డిఎంహెచ్ఒ జి.గీతాబాయి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిఎస్ఒ ఎస్.సరోజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉమెన్స్ కళాశాల వ్యవహారంపై కమిటీ వేయాలి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి

ప్రజాశక్తి - నరసాపురం



గోపీమూర్తికి వినతి అందిస్తున్న ఉద్యోగులు

బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజీ ఆస్తుల పరిరక్షణకు, అధ్యాపకుల ఉద్యోగ భద్రత కనీస వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిజ నిర్ధారణ, పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఉమెన్స్ కాలేజీ ఆస్తుల పరిరక్షణ, అధ్యాపకుల ఉద్యోగ భద్రత జీతాల కోసం 63 రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న అధ్యాపకుల దీక్షా శిబిరాన్ని సందర్శించి, వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజీలో అధ్యాపకులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. సర్వేశెట్టి ఆశయాలను తుంగలో తొక్కుతూ, వారి ఆలోచన విధానానికి వ్యతిరేకంగా యాజమాన్యం వ్యవహరించడం తగదన్నారు. మహిళా కాలేజీ అభివృద్ధి కోసం దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం చేయడం తగదన్నారు. మహిళా కళాశాల ఆస్తులు కాపాడటానికి ప్రభుత్వం ఆస్తుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అధ్యాపకులుగా పని చేస్తున్న అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనంతో కూడిన జీతాలు కల్పించాలన్నారు. ఈ కాలేజీ సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ కాలేజీలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు అరికట్టేందుకు ప్రభుత్వం ద్వారా ఒక నిజనిర్ధారణ కమిటీని, ఆస్తుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, కాలేజీ కమిటీ సభ్యులు బిల్లు బ్రదర్స్, అధ్యాపకులు పిల్లి ఝాన్సీ లక్ష్మి, వీరవల్లి గంగాలక్ష్మి, ఓలేటి భవాని, టిఎల్ఎస్.మనోహరి, జి.రాధ, సిహెచ్.సరోజిని తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీతో కలిసి ఎన్‌కార్డ్ జిల్లాస్థాయి కమిటీ ఫర్ బెటర్ కోఆర్డినేషన్ ఇన్ కంట్రోలింగ్ గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. గంజాయి సాగు నియంత్రణ, రవాణా, అమ్మకం, వినియోగం, అవగాహన, గంజాయికి బానిసలైన వారికి వైద్య సహాయం, పునరావాసం అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంపై అనర్థాలను ప్రజలకు తెలియజెప్పేందుకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే ఎక్కడ నుండి రవాణా అవుతున్నాయో వాటి మూలాలను గుర్తించేందుకు తగు చర్యలను తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో విస్తృత అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుండి నేటి వరకు ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద 8 కేసులు నమోదయ్యాయని, 33 మందిని అరెస్టు చేశామని, 25.286 కిలోల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. దీనికి సంబంధించి ఒక వాహనాన్ని కూడా సీజ్ చేశామన్నారు. మాదకద్రవ్యాలు వినియోగిస్తే కలిగే అనర్థాలపై 86 పాఠశాలలు, 225 కళాశాలల సమీపంలో వాల్‌పోస్టర్లు అతికించామని, జిల్లాలోని 71 ప్రముఖ కూడళ్లలో హోర్డింగులు ఏర్పాటు చేశారని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌పి వి.భీమారావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్‌వి.ప్రసాద్‌రెడ్డి, ఇన్‌ఛార్జి జిల్లా రవాణాధికారి డిఎస్ఎస్.నాయక్, ఆర్‌డిఒలు దాసి రాజు, కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, డిఎస్‌పిలు జైసూర్య, శ్రీవేద, డి.విశ్వనాథ్, డిఎంహెచ్ఒ డాక్టర్ జి.గీతాబాయి, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, ఐసిడిఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి వివిఎస్‌బి.రామాంజనేయరాజు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బి, వైద్యశాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుండి జులై వరకూ 124 ఘోర ప్రమాదాలు (స్పాట్ డెడ్), 106 తీవ్ర క్షతగాత్రుల ప్రమాదాలు జరిగాయని, మొత్తం 129 మరణాలు సంభవించాయని వివరించారు. వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్ల మలుపు ప్రాంతాల్లో ఎక్కువ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ వంటి వాటిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేసినట్లు తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించని వాహన యజమానులపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలన్నారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ సీటు బెల్టు, హెల్మెట్ విధిగా ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికను ఆర్‌అండ్‌బి అధికారి ఎ.శ్రీనివాస్ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌పి వి.భీమారావు, ఆర్‌అండ్‌బి అధికారి ఎ.శ్రీనివాస్, ఇన్‌ఛార్జి జిల్లా రవాణాధికారి డిఎస్ఎస్.నాయక్, ఆర్‌డిఒలు, డిఎస్‌పిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడల్లోనూ నైపుణ్యం అవసరం

లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఉదయ్ ఆరేటి

పాలకొల్లు: ఉదయ్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - పాలకొల్లు

విద్యార్థులు మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా క్రీడల్లో రాణించాలని లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఉదయ్ ఆరేటి కోరారు. భీమవరం మండలం తుందుర్రుకు చెందిన ఆయన శుక్రవారం పాలకొల్లులోని మాంటిస్సోరి హైస్కూల్లో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విదేశాల్లో రాణించాలంటే చదువుతోపాటు ఒక విదేశీ భాష రావాలన్నారు. కేవలం చదువుకుంటేనే ఉన్నత స్థాయికి రారని, నైపుణ్యం ముఖ్యమని అన్నారు. తాను విద్యతోపాటు టెన్నిస్ క్రీడాకారునిగా వెళ్లి లండన్‌లో సెటిలయ్యానని చెప్పారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఆయనకు హైస్కూల్ డైరెక్టర్ కెవి.కృష్ణవర్మ, మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు, పట్టణ పెద్దలు డాక్టర్ సంజయ్, పెనుమాక రామ్మోహన్, ఎన్‌వివిఎస్ పాపారావునాయుడు, జక్కంపూడి కుమార్, సూరిబాబు, డిటిటిసి బాబు, శిడగం సతీష్ పాల్గొన్నారు. ఉదయ్‌ను ఘనంగా సత్కరించారు.

భీమవరం టౌన్: సెంట్రల్ లండన్‌లోని రాయల్ బరో ఆఫ్ కెన్సింగ్టన్ అండ్ చెల్సియా కౌన్సిల్ డిప్యూటీ మేయర్‌గా ఇటీవల ఎన్నికై భీమవరం వచ్చిన ఆర్యన్ ఉదయ్ ఆరేటిని తారకరామా కన్‌స్ట్రక్షన్స్ అధినేత పళ్ల ఏసుబాబు ఘనంగా సత్కరించారు. ఏసుబాబు దుశ్శాలువతో ఉదయ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ విదేశాల్లో విద్యాభ్యాసానికి వెళ్లే యువత ఆరేటి ఉదయ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వడ్డి సుబ్బారావు, ఆరేటి ప్రకాష్, గన్నాబత్తుల శ్రీనివాస్, నందమూరి సుబ్బారావు, వేగి రాము, ఏసుబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాలకోడేరు: లండన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన తుందుర్రు గ్రామానికి చెందిన ఆరేటి ఆర్యన్ ఉదయ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ టివివి.ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ అన్నారు. స్థానిక కళాశాలలో ఆర్యన్ ఉదయ్‌ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ

భీమవరం టౌన్: ఉదయ్‌ను సత్కరిస్తున్న ఏసుబాబు

సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అత్యంత అభివృద్ధి చెందిన లండన్ వంటి నగరానికి డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన ఉదయ్ ఆదర్శనీయులన్నారు. డిప్యూటీ మేయర్ ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ, తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ

పాలకోడేరు: ఉదయ్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

కార్యక్రమంలో గన్నాబత్తుల శ్రీనివాస్, ఆరేటి ప్రకాష్, పుప్పాల శేషు, అకడమిక్ డీన్ కురెళ్ల భాస్కరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్.మురళీకృష్ణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ కె.రాగిణి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మంగతాయారు, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థాయి సొంతం

ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు ఆర్యన్ ఉదయ్ ఆరేటి

భీమవరం: క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు, లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఉదయ్ ఆరేటి అన్నారు. డిఎన్ఆర్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం శ్రీ విజ్ఞాన వేదిక, వాకర్స్ అసోసియేషన్, మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో పీడీ నర్సింహరాజు అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డిఎన్ఆర్ కళాశాల పాలకవర్గ ట్రెజరర్ కొత్త శ్రీనివాస్, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ రంగసాయి, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి సీతారామరాజు, ఉపాధ్యక్షులు త్యాగరాజు, మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్యక్షులు బొండా రాంబాబు, కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు, నందమూరి రాజేష్, పిఇటిలు శేఖర్‌రాజు, రామభద్రరాజు, నాయుడు, పెంకి అప్పారావు పాల్గొన్నారు.

కాల్వ గట్లను ఆక్రమిస్తే చర్యలు

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - కాళ్ల

పనులను ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు

పంట కాల్వ గట్లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. జక్కరం గ్రామం వద్ద శుక్రవారం బొండాడ పంట కాల్వ ప్రక్షాళన పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ బొండాడ పంట కాల్వలో ఆక్రమణల తొలగింపు పనులకు ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఆగేది లేదన్నారు. మూడు వారాల్లో తొలగింపు పనులు పూర్తి చేసి 19 అడుగుల గట్టుపై రహదారి ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను, నీటిసంఘాల అధ్యక్షులను ఆదేశించారు. ఆక్రమణ తొలగింపు పనులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండి డిసి ఛైర్మన్ తోట ఫణిబాబు, బొండాడ నీటి సంఘం అధ్యక్షులు మందపాటి కృష్ణమూర్తి, కోపల్లె సొసైటీ అధ్యక్షులు నంద్యాల రామరాజు (హోట్‌లైన్స్ బాబు), ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, కాళ్ల సొసైటీ అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, మాలవానితిప్ప గ్రామ సర్పంచి సాగిరాజు సుబ్బరాజు, ఆనందపురం గ్రామ సర్పంచి కొలుకులూరి ధర్మరాజు, ఎల్ఎన్‌పురం సర్పంచి నాగరాజు, ఎల్ఎన్‌పురం నీటిసంఘం అధ్యక్షులు అల్లూరు దొరయ్యచౌదరి, మాలవానితిప్ప నీటిసంఘం అధ్యక్షులు మంతెన సూర్యనారాయణరాజు, కాళ్ల నీటిసంఘం అధ్యక్షులు మొగళ్ల మాధవరావు, టిడిపి మండలాధ్యక్షులు ఆరేటి వెంకటరత్నప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

15న లేబర్ కమిషనరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాబూరావు

ప్రజాశక్తి - భీమవరం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చింతకాయల బాబూరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 15న విజయవాడలోని లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. 1214 మెమో రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు నుంచి రాబోయే నిధులను వెంటనే జమ చేయాలని, సంక్షేమ బోర్డు వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు నంగేటి కొండ, జిల్లా ప్రధాన కార్యదర్శి మండా సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దూలం ప్రసాద్, నూకల సత్తిబాబు, కేశిరెడ్డి ధనరాజు, పొట్టి పోతుల మధుసూదన్‌రావు, వీరవల్లి మాధవ, గూడూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వీరవాసరంలో ఆర్‌ఒబి నిర్మాణానికి పరిశీలన

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం-పెనుమంట్ర ఆర్‌అండ్‌బి రహదారిపై వీరవాసరం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఒబి) నిర్మాణానికి రైల్వే అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఆర్‌అండ్‌బి, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులతో ఆర్‌ఒబి నిర్మాణ విషయమై చర్చించారు. ఆర్‌ఒబి లేదా ఆర్‌యుబి వీటిలో ఏది నిర్మిస్తే రాకపోకలకు ప్రయోజనకరంగా ఉంటుందని చర్చించారు. ఆర్‌యుబి నిర్మించాలంటే దాని మెయింటినెన్స్ స్థానిక పంచాయతీ నిర్వహిస్తామని తీర్మానం ఇవ్వాలని, లేనిపక్షంలో ఆర్‌ఒబి నిర్మాణానికి ముందుకు వెళ్తామని రైల్వే అధికారులు తెలిపారు. ఆర్‌ఒబి నిర్మిస్తే ఈ మార్గంలో 30 అడుగుల వరకు వెడల్పు అవసరం ఉంటుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవు ఆర్‌ఒబి ఉంటుందని సూచనప్రాయంగా తెలిపారు. 2027 నాటికి విజయవాడ డివిజన్లో రైల్వే గేట్ల స్థానంలో ఈ నిర్మాణాలన్నీ పూర్తి చేయాలన్న నిర్ణయంతో అవసరమైన చోట ఈ రైల్వే బ్రిడ్జిల నిర్మాణ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు ఎస్.శ్రీనివాస్, బి.రాజేంద్రప్రసాద్, ఆర్‌అండ్‌బి అధికారులు బివి.రమణమూర్తి, ట్రాన్స్‌కో ఎఇ అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజినీర్ వలీ, టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైల్వే అధికారులతో మాట్లాడుతున్న చంద్రశేఖర్

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కార్యాలయం ముందు ఛైర్‌పర్సన్, కౌన్సిలర్ల ఆందోళన

ప్రజాశక్తి - నరసాపురం



బైఠాయించిన వైసిపి కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్

అధికార విపక్ష కౌన్సిలర్ల నిరసనలతో నరసాపురం మున్సిపల్ కార్యాలయం దద్దరిల్లింది. ఛైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వార్డుల్లో అభివృద్ధి పనులకు టెండర్లు పిలవడం లేదని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఛైర్ పర్సన్ బర్రె శ్రీవెంకట రమణ, వైసిపి కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాన్ని బాయ్ కాట్ చేసి కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కౌన్సిల్ ఆమోదించిన 70 పనులను టెండర్లు పిలవకుండా తనకు కావాల్సిన పనులను బాక్స్ టెండర్ల ద్వారా ఆమోదిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లపై గౌరవం లేకుండా మున్సిపాల్టీలో కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, దీనికి నీరసంగా తాము కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని ఛైర్‌పర్సన్ తెలిపారు. వైసిపి కౌన్సిలర్ల ఆందోళనకు కౌంటర్ కొందరు కౌన్సిలర్లు వన్నెంరెడ్డి శ్రీనివాస్, కేసరి గంగరాజు, కోటిపల్లి సురేష్ తదితరులు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కమిషనర్ తీరు మార్చుకుని మున్సిపాల్టీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కూటమి కౌన్సిలర్లు హెచ్చరించారు.

నిబంధనలకు నీళ్లు..!

అక్రమంగా నిర్మాణాలు - పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

నిర్మాణంలో ఉన్న భవనం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరంలో అక్రమ నిర్మాణాలు జరిగితే సహించేది లేదని ఇటీవల ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులను హెచ్చరించారు. అయినప్పటికీ అధికారుల తీరులో మార్పు రాని పరిస్థితి. మున్సిపాల్టీకి వెళ్లే దారిలోనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై ఎంఎల్‌ఎ ఆదేశాలను సైతం అధికారులు బేఖాతరు చేసినట్లు తెలుస్తోంది. పట్టణంలో అనేక అక్రమ కట్టడాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు కేవలం నోటీసులు జారీచేసి చేతులు దులుపుకుంటున్నారు. మున్సిపాల్టీకి అతి సమీపంలోనే భారీ అక్రమ కట్టడం జరుగుతుంటే ప్రతిరోజూ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్వయంగా ఎంఎల్‌ఎ రామాంజనేయులు ఆదేశించినా అధికారుల్లో ఏ మాత్రమూ మార్పు రాకపోవడం శోచనీయమనే చెప్పాలి. ప్లానింగ్ సెక్రటరీ సాయిని వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్ నిర్మించినందుకు నోటీసులు ఇచ్చి ఛార్జి షీటు దాఖలు చేశామని తెలిపారు. అయితే నోటీసులు జారీ చేసినా, ఛార్జిషీట్ దాఖలు చేసినా భవన నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతుండటం విశేషం.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - ఆచంట

ప్రతిభ ఎక్కడ ఉన్నా ప్రోత్సాహం ఉంటుందని బాల్యమిత్ర సేవా ట్రస్ట్ అధ్యక్షులు గుబ్బల రామకృష్ణ అన్నారు. జెడిపిహెచ్ఎస్ ఎంపి పాలెంలో 1989 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు 'బాల్యమిత్ర సేవా ట్రస్ట్ 1989' పేరుతో ఏటా పాఠశాలలో ప్రతిభ కనబర్చిన ప్రతి తరగతిలో మొదటి ముగ్గురు విద్యార్థులు సుమారు 15 మందికి రూ.75 వేల నగదు ప్రోత్సాహక బహుమతులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ గురువులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అంకితభావంతో పనిచేసే ఉత్తమ గురువులు వల్లూరు ప్రధానోపాధ్యాయులు ఆకన రామకృష్ణ, గణిత ఉపాధ్యాయులు టివిఎస్.శ్రీనివాసరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు గుడాల రామ వెంకట సుబ్బారావును ఘనంగా సత్కరించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు జె.జాన్‌కుమార్, ట్రస్ట్ అధ్యక్షులు గుబ్బల శివరామకృష్ణ, ట్రెజరర్ ఎస్.మస్తురరావు, ట్రస్ట్ సభ్యులు ఎం.రాజకుమార్, జి.సత్యనారాయణ, కెవి.రమణమూర్తి, జి.ప్రసాద్, కె.రంగారావు, జి.ప్రసాద్, పి.నరసింహరావు, పి.వీరాస్వామి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం కీలకం

ప్రజాశక్తి - కాళ్ల

పాఠశాలను దేవాలయంగా భావించి జనసేన నాయకులు భోగేంద్రబాబు కుమార్తె దీక్షిత పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో జరుపుకోవడం ఆనందదాయకమని ఎంఇఒ-1 డి.శ్రీనివాసరావు తెలిపారు. సీసలిలో మోడల్ ప్రాథమిక పాఠశాల స్పెషల్‌లో జనసేన సీసలి గ్రామ అధ్యక్షులు నాకల భోగేంద్రబాబు కుమార్తె దీక్షిత పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగేంద్ర బాబు పాఠశాలకు సుమారు రూ.15 వేల విలువైన ఐరన్ బీరువా, 50 భోజనం ప్లేట్లు, పిల్లలకు విద్యా సామగ్రి, చాక్లెట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ తెనాలి అశోక్‌బాబు, హెచ్ఎం ఆర్.రవికుమార్, మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు, ఎఎంసి డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు బిఆర్ఎంకె.స్వామి, ఎన్.విజయలక్ష్మి పాల్గొన్నారు.

31న ఉచిత మెడికల్ క్యాంపు

భీమవరం టౌన్: ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మెంటేవారితోట పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద బిపి, షుగర్, ఫిట్స్, పెరాలసిస్ పేషెంట్లకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.బలరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో 3 నెలలకు సరిపడా మందులు రూ.300లకే అందిస్తున్నట్లు తెలిపారు. భీమవరం, చుట్టు పక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపు నిర్వాహకులు సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్లు, ఎలైట్ బృందానికి వసుధ ఫౌండేషన్, డెక్కన్ ఫైన్‌కెమికల్స్, ఎస్ఎల్ఐ ఆసుపత్రి వారికి, స్వచ్ఛంద సంస్థలకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్వామా ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా నీటి నిర్వహణ సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో భీమవరం, తణుకు రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్లలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కెసిహెచ్.అప్పారావు శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్యవసర సమయంలో ప్రాణాలు రక్షించడానికి రక్తదానం ఎంత ముఖ్యమో చెప్పారు. కలెక్టర్ సూచన మేరకు డ్వామా సిబ్బంది తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పాల్గొని, భీమవరం, తణుకు కేంద్రాల్లో కలిపి 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ ఎంఎస్ఎన్వీ.భద్రిరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలను ప్రారంభించడం ప్రజల రక్తదానంపై అవగాహన కల్పించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. డాక్టర్ డిఎస్.వర్మ (మెడికల్ ఆఫీసర్), డ్వామా నుండి శ్రీనివాస్, రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

4న గీత కార్మికుల ధర్నా

భీమవరం : వచ్చే నెల 4వ తేదీన భీమవరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద గీత కార్మికుల ధర్నా నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కడలి పాండు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గీత కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఈ నెల 30న మద్యం షాపులకు లాటరీ తీస్తున్న నేపథ్యంలో 4వ తేదీకి గీత కార్మికుల ధర్నాను మార్చినట్లు తెలిపారు. భీమవరంలో జరిగే ధర్నాను సంఘం ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి హాజరుకానున్నట్లు తెలిపారు. గీత కార్మికులు మాకులు, ముస్తాదులు ధరించి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాగిత రాధాకృష్ణ, చిన్న వీరభద్రరావు, సాయిబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు జాతీయ సదస్సు

ప్రజాశక్తి - పెనుగొండ

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మునిపల్లె రాజు శత జయంతి సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఎస్‌వికెపి అండ్ డాక్టర్ కెఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో శనివారం జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీతో కలిసి కళాశాల ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు జాతీయ సదస్సుకు సంబంధించిన వివరాలను తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ వైవివి.అప్పారావు మాట్లాడుతూ సాహిత్య అకాడమీ వారు జాతీయ సదస్సు నిర్వహించడం హర్షదాయకమని తెలియజేశారు. ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, విద్యుత్ భారాన్ని తగ్గించాలని లేకుంటే మరో పోరాటం తప్పదని సిపిఎం మండల కన్వీనర్ సిరపవరపు రంగారావు, మండల కమిటీ సభ్యులు బంకూరు నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు అల్లు సుబ్బారావు తెలిపారు. విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ స్థానిక ఉల్లిపాయల మార్కెట్ ఆఫీసులో అమరవీరులకు చల్లా చంద్రరావు ఆధ్వర్యంలో సిరపవరపు రంగారావు, బంకూరు నాగేశ్వరరావు, అల్లు సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యుత్ భారాన్ని ప్రజలపై తగ్గించాలని లేకుంటే మరో పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో కనక వెంకటరావు, మతల అచ్యుతరావు, సిరప్ మహేష్, బర్ల బాలాజీ, మీసాల శ్రీనివాస్, కాటా నరేష్, గంట గోపి పాల్గొన్నారు.

భీమారం టౌన్ : విద్యుత్ అమరవీరులకు సిపిఎం నాయకులు శుక్రవారం సిపిఎం నాయకులు నివాళులర్పించారు. తోకతిప్ప గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సభ్యులు ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు తగ్గిస్తానని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమని చెప్పి అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై వేల కోట్ల భారం వేసిందన్నారు. ఇప్పటివరకూ వసూలు చేసిన సర్దుబాటు ఛార్జీలను ప్రజలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామన్నారు. బొడ్డు లక్ష్మీపతి పొన్నమండ నాగేశ్వరరావు, తిరుమాని సూర్యనారాయణ పాల్గొన్నారు.

పోడూరు: విద్యుత్ భారాలను ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ పోరాటం తప్పదని సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు అన్నారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో భారాలకు వ్యతిరేకంగా పోడూరులో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు బురాబత్తుల వెంకట్రావు, గండికోట వెంకన్న, సత్యనారాయణ, కౌరు శ్రీను, కె.భద్రం పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

తణుకు: వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు కేసులు రాజీ చేసుకోవచ్చని ఛైర్మన్, నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. ఈ సందర్భంగా జడ్జి సత్యవతి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్, క్రిమినల్, ఎక్సైజ్, చెక్ బౌన్స్, బ్యాంకు అప్పు కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కేసులు రాజీ చేయడానికి న్యాయవాదులు, పోలీసు అధికారులు తమ సహాయ సహకారాలను అందించి ఎక్కువ కేసులు రాజీ చేసే విధంగా కృషి చేయాలని కోరారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ గురించి మీ న్యాయవాదులను, పోలీసు సిబ్బందిని, కోర్టు సిబ్బంది సలహాలు తీసుకోవాలని అన్నారు.

ఎఎన్‌ఎంలకు సత్కారం

గణపవరం: గణపవరం పిహెచ్‌సిలో పని చేస్తున్న ఎఎన్‌ఎంలు, ఇతర మహిళా ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో శుక్రవారం పిహెచ్‌సి డాక్టర్లు పి.కరణ్మయి, కె.ఓంకార్ నాద్ వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలందించిన డి.శిరోమణి, కె.పుష్పావతి, జి.కనకలక్ష్మి, ఎస్.సముద్రవేణి, సుజాత వరలక్ష్మి సేవలను స్థానిక ప్రజలు మరిచిపోరన్నారు. ఎక్కడ పని చేసినా ప్రజల మన్ననలను పొందాలన్నారు. సిహెచ్‌ఒ జాలాది విల్సన్‌బాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ సేవలు ఎనలేనివి

ఉండి: లోహితను సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

ప్రజాశక్తి - ఉండి

తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషి ఎనలేనిదని ఉండి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని వై.రామలక్ష్మి అన్నారు. శుక్రవారం పాఠశాలలో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించి గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ గ్రాంథికంగా ఉన్న తెలుగు భాషను వాడుక భాషకు తీసుకురావడానికి ఉద్యమించి సాధించిన ఘనుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు తెలుగు పద్య, సామెతలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, ఇ.సుదర్శన్, కె.లక్ష్మీదేవి, సిహెచ్.రాము, మధుసూదనరావు పాల్గొన్నారు.

క్రీడా రంగంలో రాణించి తమదైన ముద్ర వేసుకున్న మహిళలను సన్మానించడం మన బాధ్యత అని మహాదేవపట్నం గాదిరాజు అప్పల నరసింహరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్‌బాబు తెలిపారు. మహాదేవపట్నం హైస్కూల్లో జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు, జిల్లా గర్ల్స్ వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాదిరాజు లోహితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. గాదిరాజు లోహిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. జాన్‌బాబు మాట్లాడారు. లోహితను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

నరసాపురం : వైఎన్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు వెలుగు కార్యక్రమంలో భాగంగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు ధవళ లక్ష్మీనరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రస్తుతం వ్యవహారిక భాషా పితామహునిగా పిలవబడుతున్న రామ్మూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. వ్యవహారిక భాష అయిన తెలుగును పాఠ్యాంశాలుగా తీసుకొచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు అధ్యక్షత వహించారు. కళాశాల అకాడమిక్ సలహాదారుడు ఆర్‌వి సుబ్బారావు, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినమిల్లి శ్రీనివాస్ మాట్లాడారు. కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ, తెలుగు శాఖా విభాగాధిపతి సాదే యాకోబు, సంస్కృత శాఖ విభాగాధిపతురాలు కెవిఆర్‌బి.వరలక్ష్మి పాల్గొన్నారు.

తణుకు : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తణుకులో శ్రీ చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కళాశాలలో 2కె రన్ నిర్వహించి బహుమతులు అందజేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంకు సూర్యనారాయణ తెలిపారు. బాలుర పోటీలను టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బి.రామకృష్ణ ప్రారంభించగా, బాలికల పోటీలను బిజెపి పట్టణ అధ్యక్షులు బొల్లాడ నాగరాజు ప్రారంభించారు. రీజినల్ ఇన్‌స్పెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బి.జాన్సన్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈ వేడుక జరుపుకుంటున్నట్టు తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ మానేపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు హాజరవ్వగా వారికి బసవ రామకృష్ణ అల్పాహారం అందించారు. విజేతలకు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజినీర్ బండారు నరసింహమూర్తి, పద్మావతి బహుమతులు అందించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రెజరర్ కె.బాబూరావు, వ్యాయామ ఉపాధ్యాయులు కెవిఆర్.సుబ్బారావు, ఎం.నాగరాజ్యం, పి.వల్లి, ఎం.విజయదుర్గ, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి కె.గోపాల్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందిద్దామని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ ఛైర్మన్, లయన్ సౌజన్య అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. జాతీయ క్రీడా దినోత్సవం

పాలకోడేరు : రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సందర్భంగా ధ్యాన చంద్ చిత్ర పటానికి నివాళులర్పించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాతృభాషను బోధిస్తున్న ఉపాధ్యాయుని రత్నకుమారిని క్లబ్ తరపున సత్కరించారు. అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా శశి ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడి విజేతలకు పతకాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకివీడు : క్రీడాకారులకు ధ్యాన్ చంద్ మార్గదర్శకంగా నిలుస్తారని నంగడ్డ సాయితేజ తెలిపారు. ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాలు అజ్జమూరు గరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్‌విఎస్.నారాయణ మాట్లాడారు.

గణపవరం: తెలుగు భాషకు వన్నె తెచ్చింది గిడుగు రామ్మూర్తి అని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. రామ్మూర్తి జయంతి సందర్భంగా సభ నిర్వహించారు నిర్మలాకుమారి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, కవితా రచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ కె.స్వరూపరాణి, ఎన్‌విఎన్‌బి.శ్రీనివాస్‌రావు, సిహెచ్ అనురాధ పాల్గొన్నారు.

పెనుమంట్ర : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జాతీయ క్రీడా కారులు, విశ్రాంత పీడీ కర్రి కృష్ణా రెడ్డి అన్నారు. మార్టేరు (నెగ్గిపూడి) శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా, తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎం కట్టా మధుసూదనరావు, పీడీ జిఎస్ఎస్ ప్రసాదరెడ్డి, సిహెచ్ శైలజ, వై.జాన్‌కెనడీ పాల్గొన్నారు.

కాళ్ల : తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలుగు ఉపాధ్యాయులు పెంకి విజయకుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో గిడుగు రామూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు తల్లి పటాలకు ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పెంకి విజయకుమార్ మాట్లాడారు. అనంతరం తెలుగు పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


భీమవరం టౌన్ : మాట్లాడుతున్న శ్రీసూర్య భగవాన్‌రాజు

భీమవరం టౌన్ : అనాకోడేరు, డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీసూర్య భగవాన్‌రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి తెలుగు భాషపై పట్టు సాధించాలన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ఎన్.శారద, సంధి ప్రేమరాజు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని పద్యాలు, గేయాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు రేపాక వెంకన్నబాబు, బి.వనజ, బి.రాధామణి, ఎంవి.శ్రీలక్ష్మి, బి.జ్యోత్స్న, కె.రాజేష్ కుమార్‌రాజు, జిఎస్.విజయలక్ష్మి, సిహెచ్.శ్రీనివాస్, కె.గిరిజ రమాదేవి, సిహెచ్.జలాబాయి, వై.శకుంతల, ఎం.బాల పల్లాలరాజు పాల్గొన్నారు.

పెనుగొండ రూరల్ : గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా, క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. హెచ్ఎం ఎస్‌టిహెచ్ ప్రసాద్, ఉపాధ్యాయుల ప్రతినిధి పీతల రవికుమార్ మాట్లాడారు. సిహెచ్ రామకృష్ణ, పి.నిర్మలాకుమారి, కె.వరలక్ష్మి, గాయత్రీ దేవి పాల్గొన్నారు.

పాలకోడేరు : వేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలను పాఠశాల హెచ్ఎం జివివి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చాండ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పంపన సాయిబాబు, జి.సుభోసుబాబు మాట్లాడారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పంపన సాయిబాబు సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతి ప్రదానంచేశారు. ఎం.వెంకటరమణ, జె.శ్రీనివాసరావు, పి.ఫణిరాజేష్, ఎం.నాగబాబు, జె.ఏసుబాబు సిహెచ్ రాధ, బి.పార్వతి, ఎంఎస్.శ్రీనివాసరావు, డి.వరలక్ష్మి, ఆర్.రాజవర్ధని, వివిఎస్.శ్రీధర్, ఇ.రూపలత, వి.ఝాన్సీ, పంపన సాయిబాబు, ఎం.విశ్వనాథరాజు పాల్గొన్నారు.

తణుకు: గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో గ్రాంథిక భాషలో ఉండే తెలుగు పదాలను సామాన్యులు సైతం అర్థం చేసుకునేలా వాడుక భాష కావాలని రామ్మూర్తి చేసిన ఉద్యమం నేటి తరాలకు ఆదర్శనీయమన్నారు.

తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు అని సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కరరావు అన్నారు. స్థానిక ఎస్‌విఎస్ స్కూల్ ప్రాంగణంలో గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సంకు మనోరమ మాట్లాడారు. తెలుగు మన జాతి వెలుగు అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపల్ సంకు మనోరమను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. స్కూల్ డైరెక్టర్ ద్విభాష్యం కేశవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల నిధులు తక్షణం విడుదల చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు కేవలం ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై ఆధారపడి డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ వంటి అనేక కోర్సులు చదువుతున్నారని పేర్కొన్నారు. సకాలంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యాజమాన్యాలు కూడా కళాశాలలు నిర్వహించడం కష్టమవుతున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును, యాజమాన్యాల కళాశాలల నిర్వహణను దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని విద్యాశాఖామంత్రి నారా లోకేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ కోనా శశిధర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని పేర్కొన్నారు.

నరసాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ

31న అఖిలపక్ష సమావేశం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ ప్రభుత్వానికి వివరణ తెలిపేందుకు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నరసాపురం అఖిల పక్ష జెఎసి నేత, సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షతన ఈ నెల 31వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంఎల్‌ఎ కార్యాలయంలో అఖిల పక్షం సమావేశం నిర్వహించనున్నట్లు జెఎసి సభ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల మార్పుల పున:పరిశీలనలో భాగంగా భౌగోళిక అర్హతలున్న నరసాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని ప్రభుత్వం, జిల్లా కేంద్రాల పరిశీలన కమిటీ దృష్టిలో పెట్టేందుకు, భవిష్యత్ కార్యాచరణ అఖిల పక్షం సమావేశం ముఖ్యోద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు, ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, భవన నిర్మాణ కార్మికుల సంఘం, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

అంకితభావంతో పనిచేయాలి

ఎంఎల్‌సి గోపీమూర్తి

ప్రజాశక్తి - నరసాపురం


శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న గోపీమూర్తి

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలూ పొందడం ద్వారా వృత్తికి సార్థకత అని ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి అన్నారు. సీతారాంపురం సౌత్ అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులఖండం శ్రీనివాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ హెచ్‌ఎం.శ్రీనివాస్ విధి నిర్వహణలో ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిచేలా బోధన చేశారన్నారు. తద్వారా అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఉపాధ్యాయుడుగా ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ నాయకుడిగా విద్యా పరమైన సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఒ పి.పుష్పరాజ్యం, సర్పంచి దొండపాటి వెంకట్, విద్యా శాఖాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పులఖండం శ్రీనివాస్ దంపతులను ఎంఎల్‌సి గోపీమూర్తి, యుటిఎఫ్ నాయకులు, అభిమానులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు

మామిడి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

మామిడి రైతులు యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడి పొందొచ్చని ఉద్యాన వన శాస్త్రవేత్త బిందు ప్రవీణ్ తెలిపారు. రామన్నపాలెంలో సర్పంచి బందెల ఎలీషా అధ్యక్షతన శుక్రవారం రైతులకు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మామిడికాయలు కోత అనంతరం రైతుల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ప్రభాకర్ రావు మాట్లాడారు. మామిడి తోటల పెంపకానికి హెక్టార్‌కు మొదటి విడతగా రూ.30,000, రెండో విడతగా రూ.20,000 ప్రభుత్వ రాయితీపై రుణాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి కె.ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుల రక్షణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - ఆకివీడు

వృద్ధులు సమస్యలను దాచిపెట్టుకుని వేదనకు గురి కావొద్దని, ఏ సమస్యలున్నా పరిష్కరించుకోవాలని, అందుకు తమ సహకారం అందిస్తామని సర్ ఆర్థర్ కాటన్ వృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య చెప్పారు. జాతీయ వృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా స్థానిక వ్యాపార ప్రముఖుడు అట్లూరి రంగారావు నివాసంలో వృద్ధుల రక్షణ చట్టంపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సభకు బంగారయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. రక్షణ చట్టం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందన్నారు. అనంతరం దాత అట్లూరి రంగారావు మాట్లాడారు. అనంతరం ఆయన భార్య అట్లూరి లక్ష్మీకుమారి జ్ఞాపకార్థం వందమంది వృద్ధులకు భోజనాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ పుప్పాల సత్యనారాయణ (పండు) కౌన్సిలర్ గేదెల అప్పారావు, గోపిశెట్టి సత్యవతి పాల్గొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- I ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.P. No. 565 of 2024
Between:
Inapanuri Ravi Teja ... Petitioner
And
Mr. Goudimetla Saichandu & Others ... Respondents
To
2. Mr. Vakada Jeevan Sai Kiran, S/o. Ramana, Aged: Major, Occupation: Business R/o. D. No. 3-47-19, Housing Board Colony, Tadepalligudem Village & Mandal, West Godavari District, A.P. State-534101.
NOTICE
Please take notice that in the above matter the petitioner had filed case against you Respondents No.2 for compensation for Rs.8,00,000/- and the same is posted for your appearance on 07-10-2025.
You are advised to appear on **07-10-2025** at 10-30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.
(BY THE ORDER OF THE COURT)
M/s. CHINTALA YADAIAH
R. ANJAIAH, CH. RAJU, D. SRIVIDHYA
Advocates
23-78/11,15 th cross,
R. K. Nagar, Anandbagh,
Malkajgiri,Hyderabad-47.
9849269006,9701814442
Date:29-08-2025
Place: Hyderabad.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) TADEPALLIGUDEM
FDP.No.4/2024 in
I.A.No.286/2024 in O.S.No.121/2010
Between:
1.Manepalli Satyanarayna Murthy and Other ...Petitioner/Plaintiffs
And
1.Manepalli Gavaraju & Others ...Respondents/Defendants
To.
Respondent No.3:
Manepalli Anjaneyulu,
S/o.Venkata Ratnam, Aged 60 Yrs,
Business, Pydiparu.
పై నెంబరు Final Decree పిటీషనులో శ్రీకోర్టు వారు R3 (Respondent) నకు నోటీసులు పంపించినప్పటికిని మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీకోర్టు వారు through Substituted Service ద్వారా పేపరు పబ్లికేషన్ ఆర్డరు వేసినందున ఈ పబ్లికేషన్ ద్వారా నోటీసు అమలు నిమిత్తం ది.**01-09-2025** తేదీన ఉదయం 10.30 గంIIలకు లగాయితు పై కోర్టులో హాజరు కావలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడం అయినది.
Thota Rambabu
Advocate,
Tadepalligudem
Vijaya Tower
Cell: 9848377437
Tadepalligudem
Dt.16-08-2025

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి
పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం, డోర్‌నెం.6-159, A.S.R.నగర్‌కు చెందిన నడింపల్లి విశ్వభగవాన్ వర్మ, S/o.వెంకట శ్రీనివాసరాజు అను నా యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. సర్టిఫికెట్స్ నెం.SSC (Regular) శ్రీ కాకతీయ హైస్కూల్, భీమవరం SSC **మార్క్‌లిస్ట్ నెం.1410118331** మరియు శ్రీకాకుళం జిల్లా శ్రీచైతన్య కాలేజి ఇంటర్మీడియట్ **మార్క్‌లిస్ట్ నెం.1601212965** నెం. గల అను నా యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ ది.09-08-2025 తేదీన భీమవరం నుండి పాలకోడేరు ఇల్లు మారుచుండగా దారి మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సు తెలియజేయగలరు.
నడింపల్లి విశ్వభగవాన్ వర్మ, S/o.వెంకట శ్రీనివాసరాజు, డోర్‌నెం.6-159, A.S.R.నగర్, గొల్లలకోడేరు, పాలకోడేరు మండలం, ప.గో.జిల్లా. సెల్: 9398645521

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- I ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.P. No. 564 of 2024
Between:
Inapanuri Charan Teja ... Petitioner
And
Mr. Goudimetla Saichandu & Others ... Respondents
To
2. Mr. Vakada Jeevan Sai Kiran, S/o. Ramana, Aged: Major, Occupation: Business R/o. D. No. 3-47-19, Housing Board Colony, Tadepalligudem Village & Mandal, West Godavari District, A.P. State-534101.
NOTICE
Please take notice that in the above matter the petitioner had filed case against you Respondents No.2 for compensation for Rs.4,00,000/- and the same is posted for your appearance on 07-10-2025.
You are advised to appear on 07-10-2025 at 10-30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.
(BY THE ORDER OF THE COURT)
M/s. CHINTALA YADAIAH
R. ANJAIAH, CH. RAJU, D. SRIVIDHYA
Advocates
23-78/11, 15 th cross,
R. K. Nagar, Anandbagh,
Malkajgiri,Hyderabad-47.
9849269006, 9701814442
Date:29-08-2025
Place: Hyderabad.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.17/2022 in O.S.No.164/2014
బిట్వీన్ :
కూనపరెడ్డి సత్యనారాయణ ...పిటీషనరు/డి.హెచ్.ఆర్
అండ్
శిద్దాని విజయకుమార్ ...రెస్పాండెంటు/జె.డి.ఆర్
పై నెంబరు ఇ.పిలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంట్ డెట్టార్స్ స్వాధీనములో గల ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్థి పై కోర్టు వారిచే ది.18-08-2025వ సం.రం. తేదీన ఉదయం 10.30 ని.ల లగాయితు వేలం వేయబడును. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కొనుగోలు చేయవచ్చును.
షెడ్యూలు
పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం, నరసాపురం సబ్-రిజిస్ట్రార్ వారి పరిధిలో గల నరసాపురం, 7వ వార్డు, శిద్దాని వారి వీధి, డోర్‌నెం.4-4-52రులో చ.గ.38.00లు స్థలముకు ఈ క్రింది వ్రాయబడిన హద్దుల మధ్య ఉన్నది.
తూర్పు: శిద్దాని మోహనరావు గారి పోర్షన్
దక్షిణం: శిద్దాని రామారావు గారి గోడ
పడమర: శిద్దాని దుర్గా ప్రసాద్ గారి ఆస్థి
ఉత్తరం: ఉమ్మడి సందు
ఈ హద్దుల మధ్య చ.గ.38.00లు స్థలము, నానా విధ ఫలవృక్షములతో సహా పూర్తిగా వేలం వేయబడును.
డి.హెచ్.ఆర్.విలువ రూ.3,80,000/-
అమీనా విలువ రూ. /-
జె.డి.ఆర్. విలువ తెలియజేయలేదు.
వేలం తేది.18-09-2025
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
మోచర్ల సత్యకృష్ణ
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
జంపా వారి వీధి, నరసాపురం.
సెల్: 9866259514.

చరాస్తి వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.10/2023 in O.S.No.103/2014
Between:
ఆచంట బదిరినారాయణ,
W/o.ఆచంట లెనే వెంకట రంగనాయక ప్రభు,
నరసాపురం, 15వ వార్డు ...డి.హెచ్.ఆర్/వాది
Vs
ఆచంట లక్ష్మీనారాయణ, S/o.నర్సింహారావు,
53 సం.రం.లు, డోర్‌నెం.15-5-29, చల్లాలమ్మ గుడి ప్రక్కన, నరసాపురం. ...జె.డి.ఆర్/ప్రతివాది
పై నెంబరు ఇ.పిలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంట్ డెట్టార్ సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన చరాస్తులు పైకోర్టు వారిచే ది.08-09-2025వ సం.రం. తేదీన ఉదయం 10.30 ని.ల లగాయితు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని ఈ దిగువ తెలిపిన చరాస్తులను కొనుగోలు చేయవచ్చును.
చరాస్తుల వివరం

వ.నెం.	వివరం	సంఖ్య	రూపాయలు
1.	ఓనీడా కలర్ టెలివిజన్	1	15000
2.	గంగా సీలింగ్ ఫ్యాన్స్	4	4000
3.	యల్.జి.రిఫ్రిజిరేటర్	1	15000
4.	మిక్సి	1	1500
5.	వెట్ గ్రైండర్	1	8000
6.	ప్లాస్టిక్ ఛైర్స్	4	2000
7.	ఇనుప బీరువాలు	2	16000
8.	బ్లూస్టార్ ఎయిర్ కండీషనర్		20000
	మొత్తం విలువ		**81500**

డి.హెచ్.ఆర్ విలువ రూ.93,000/-
అమీనా విలువ రూ.81,500/-
జె.డి.ఆర్. విలువ తెలియదు
వేలం తేది.08-09-2025
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
మోచర్ల సత్యకృష్ణ
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
జంపా వారి వీధి, నరసాపురం
సెల్: 9866259514